
కెరటం ( సామాన్యుడి ఆయుధం ) న్యూస్

మంగళవారం 12, డిసెంబర్ 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# దటీజ్ తుమ్మల

- తప్పుడు కేసులు పెట్టిన అధికారులకు స్వీట్ వార్నింగ్
- తొలి సమావేశంలోనే పదునెక్కిన పదాలు



కెరటం న్యూస్, ప్రత్యేక ప్రతినిధి

**ఖమ్మం జిల్లాలో సీనియర్** పొలిటీషియన్ తుమ్మల నాగేశ్వరరావు అప్పుడే తన మార్క్ రాజకీయానికి తెర లేపారు. నాలుగు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ చరిత్ర కలిగిన తుమ్మల తనదైన శైలిలో రాజకీయాలను రక్తి కట్టించడం అలవాటుగా చేసుకున్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీఆర్ హయాంలో రాజకీయ ఓనమాలు దిద్దిన తుమ్మల.. ఎన్టీఆర్ తో పాటు చంద్రబాబు నాయుడు, కేసీఆర్ మంత్రివర్గాల్లో సైతం సుదీర్ఘ కాలం మంత్రిగా పనిచేసిన అనుభవం గడించారు. ఆయన మంత్రిగా పని చేసిన కాలంలో తప్పులు చేసిన అధికారులు గడగడ వణికి పోయేవా రు. జిల్లా కలెక్టర్లు సైతం ఆయన వాగ్దాటికి భయ పడేవారు. అభివృద్ధి కార్యక్రమాల్లో అలసత్వం వహిం చిన అధికారులపై చండశాసనుడిలా విరుచుకుపడే వారు. ఈ క్రమంలో ఆయన మళ్లీ మంత్రి పదవి చేపట్టి జిల్లాకు వచ్చిన వేళ మిగతా 2లో..



# మధిరలో ప్రతిష్టాత్మక ప్రాజెక్టు

- ఇందిర డైరీకి శ్రీకారం
- డిఆర్డిఓ, ఐకెపి అధికారులతో భట్టి సమీక్ష
- నాలుగు లక్షల లీటర్ల పాల ఉత్పత్తి లక్ష్యంగా ఏర్పడనున్న పరిశ్రమ
- ఇందిర డైరీలో వచ్చే లాభాలు వాటాదారులకే పంపిణీ
- మహిళలను పారిశ్రామికవేత్తలుగా చేయడమే ఇందిర లక్ష్యం..

5

# షెడ్యూల్డ్ కులాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం..



- అభివృద్ధి, సంక్షేమంలో ముందడుగు
- నిరుపేద విద్యార్థులకు కార్పొరేట్ విద్యావకాశాలు
- 9విడతల్లో 826మందికి స్టడీ సర్కిల్ ద్వారా ప్రత్యేక శిక్షణ
- 96మందికి ప్రభుత్వ ఉద్యోగాలు
- అత్యున్నత విదేశీ విద్యకు బీఆర్ అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకం
- విద్యార్థులకు ఉపకారవేతనాలు..
- అన్నింటా ప్రభుత్వం అండ
- 'కెరటం న్యూస్' ఇంటర్వ్యూలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ

వనం నాగయ్య, కెరటం న్యూస్

**షెడ్యూల్డ్ కులాల** అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక రకాల బృహత్తర సంక్షేమ కార్యక్రమాలు నిర్వహి స్తోంది.. ప్రధానంగా ఎస్సీల అభి వృద్ధి, సంక్షేమం రెండు కండ్లులా ముందడుగు వేస్తోంది.. ఉన్నత విద్య ఖరీదైన నేటి రోజుల్లో నిరు పేద షెడ్యూల్డ్ కులాల విద్యార్థు లకు కార్పొరేట్ విద్యను ఉచితం గా అందిస్తోంది.. పోటీ పరీక్షలకు హైదరాబాద్ లాంటి మహాన గరాలకు పరుగులు పెట్టకుండా మిగతా 2లో..

# దటీజ్ తుమ్మల..

(మొదటిపేజీ తరువాయి..)

జిల్లా అధికారుల్లో వణుకు మొదలైంది.

**తొలి పలుకుల్లోనే చురకలు..**

ఖమ్మం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన తుమ్మల రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి జిల్లాకు తొలిసారిగా విచ్చేసిన సందర్భంలోనూ అధికారుల గుండెల్లో గుబులు పుట్టించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి జిల్లాకు వచ్చిన ఆయన ఖమ్మంలో తొలిసారిగా నిర్వహించిన సమావేశంలో అధికారులకు తనదైన శైలిలో హెచ్చరిక జారీ చేయడం చర్చనీయాంశంగా మారింది. తుమ్మల ఏమన్నారో ఆయన మాటల్లోనే.. "ఖమ్మం జిల్లా అభివృద్ధిలో 40 సంవత్సరాలపాటు కష్టపడ్డాను.. ఇక ఆగిపోదామని అనుకున్న సమయంలో భట్టి విక్రమార్క మరో అవకాశం కల్పించారు. ఆ శ్రీరామచంద్రుడి దయవల్ల రేవంత్ రెడ్డి హయాంలో మళ్లీ మంత్రిగా అవకాశం దక్కింది.

అధికారులు గతంలో పనికిమాలిన వాళ్ల ఒత్తిడి వల్ల తప్పులు చేసి ఉంటే బాధపడొద్దు.. ఆ పాపం వాళ్లదే.. మీది ఏమాత్రం కానేకాదు.. ఎక్కడ తప్పుడు కేసులు నమోదు చేసినా.. ఎక్కడ భూ కబ్జాలు జరిగినా.. అధికార బలంతో అమాయకులపై బెదిరింపులకు పాల్పడినా వాటిని జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ ఇద్దరు కలిసి సరి చేయాల్సిన అవసరం ఉంది.

**మీరు ఎక్కడికి వెళ్లాల్సిన పనిలేదు.. ఇక్కడే ఉండి ప్రజలకు సేవ చేయాలి..**

ఖమ్మంలో గడిచిన ఐదేళ్లలో కొన్ని తప్పులు జరిగాయని ప్రచార సమయంలో నా దృష్టికి వచ్చింది. వాళ్ళను మీ దగ్గరికి పంపిస్తా.. మీరిద్దరూ వాటిని సెట్ రైట్ చేయాలి.. తప్పుడు కేసులు, భూకబ్జాలు, బెదిరింపులకు ఇకపై ఆస్కారం లేకుండా ప్రజలకు సేవ చేయడంలో శ్రమించండి. ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీల అమలులో నా భాగస్వామ్యం ఉంటుంది.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో ప్రజల అవసరాలు తీర్చేందుకు నా శక్తివంచన లేకుండా కష్టపడతాను.." అంటూ జిల్లా కలెక్టర్ గౌతమ్, పోలీస్ కమిషనర్ విష్ణు వారియర్ ఉన్న వేదికపై నుంచే తుమ్మల వ్యాఖ్యానించడం రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకుంది.

**బదిలీల భయం..:** తాజాగా వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేసిన వ్యాఖ్యలతో జిల్లా అధికారుల్లో భయం పట్టుకుంది. గతంలో కొనసాగిన నేతలకు జేబులో మనిషల్లా పని చేసిన అధికారులు బదిలీ కాక తప్పదన్న వాదన సర్వత్రా వినిపిస్తోంది. ఖమ్మంలో పని చేసిన ఓ పోలీసు ఉన్నతాధికారి పూర్తిగా రాజకీయ రంగు పులుముకుని భూ కబ్జాలు, అక్రమ కేసుల వ్యవహారాలకు ఆజ్యం పోశారు. ఆయన ఎన్నికలకు ముందే స్వచ్ఛంద పదవి విరమణ పొందడం చర్చకు కారణమైంది. కాగా ఆ అధికారి చెప్పినవన్నీ చేసిన కింది స్థాయి పోలీసు అధికారులకు ఇప్పుడు ముచ్చెమటలు పడుతున్నాయి. అలాగే పోలీసు శాఖతో పాటు రెవెన్యూ వంటి కీలక విభాగాల్లో సైతం బదిలీలు అనివార్యం కానున్నాయన్న చర్చ జరుగుతోంది.



# గ్రామీణ వైద్యుల సమస్యలు పరిష్కరించాలి

## నూతన ప్రభుత్వానికి అభినందనలు తెలిపిన ఆర్ఎంపిడబ్ల్యూఏ

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** తెలంగాణ లో ఉన్న గ్రామీణ వైద్యుల సమస్యలు పరిష్కరించాలని ఆర్ఎంపిడబ్ల్యూఏ జిల్లా అధ్యక్షార్యదర్శులు బొమ్మినేని కొండలరావు, బోయినపల్లి శ్రీనివాస్ రావు నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు. ఖమ్మం పట్టణంలో సోమవారం ఓ ప్రవేట్ పంక్షన్ హాల్లో జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామీణ వైద్యులను మోసగించిందని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రస్తుతం తెలంగాణ లో ప్రజాప్రభుత్వం ఏర్పడిందని నూతనంగా ఏర్పాటు చేసుకున్న రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్ఎంపిడబ్ల్యూఏ సంఘం నుంచి శుభాకాంక్షలు తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి గా పనిచేసిన దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో గ్రామీణ వైద్యులకు పెద్దపీట వేశారని అదే తరహా ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం గ్రామీణ వైద్యులకు శిక్షణ తరగతులు నిర్వహించి 108,102 లలో ఉద్యోగ ఆవకాశాలు కల్పించి ప్రభుత్వం నుంచి అందే సంక్షేమ పథకాలు అమలు చేయాలని విజ్ఞప్తి చేసారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి గ్రామీణ వైద్యులంతా పూర్తిగా సహకరిస్తామని అదేవిధంగా అభివృద్ధి లో భాగస్వామ్యోతామన్నారు.ఈకార్యక్రమంలో ఆర్ఎంపిడబ్ల్యూఏ రాష్ట్ర కమిటీ సభ్యులు కొంగర గోపీ ,జిల్లా గౌరవ అద్యక్షులు అవుకు వెంకటేశ్వర్లు ,జాయింట్ సెక్రటరీ ఎస్వీ రామారావు సీనియర్ నాయకులు బిక్షమయ్య నారాయణ దరిపల్లి భాస్కర్ ఖాసీం మాధవరెడ్డి రహీం గౌతమ్ బాలు కాంతారావు రమేష్ షేక్ నాగుల్ మీరా ముజీ తదితరులు పాల్గొన్నారు.

# షెడ్యూల్డ్ కులాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

(మొదటిపేజీ తరువాయి..)

ఖమ్మంలోనే ప్రత్యేకంగా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్టడీ సర్కిళ్లు ఏర్పాటుచేసి వందలాది మందికి ప్రత్యేక శిక్షణ ఇచ్చి ప్రభుత్వ ఉద్యోగులుగా తీర్చిదిద్దుతున్నామని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ అన్నారు. సోమవారం ఆయన తన చాంబర్‌లో 'కెరటం న్యూస్' ప్రతినిధికి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లాలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధికి గాను రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న అనేక పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాటల్లోనే...



**10,705 మందికి ఉపకార వేతనాలు..**

జిల్లాలోని వివిధ మండలాల్లో ఉన్న 50 షెడ్యూల్డ్ కులాల వసతి గృహాల్లోని 10,705 మంది పోస్ట్ మెట్రిక్ విద్యార్థులకు, 6,220 మంది ప్రీ మెట్రిక్ విద్యార్థులకు ఉపకార వేతనాలు అందిస్తున్నామని డీడీ కస్తాల సత్యనారాయణ తెలిపారు. ఎంటీఎఫ్ కింద ఇంటర్ విద్యార్థులకు రూ.500లు, డిగ్రీ పీజీ విద్యార్థులకు రూ.600లు, ఆర్టీఎఫ్ కింద విద్యార్థులకు సంబంధిత యూనివర్సిటీ నిబంధనల మేరకు ఉపకార వేతనాలు అందిస్తున్నామని తెలిపారు. దీంతో పాటు కులాంత వివాహాలు చేసుకున్న వారికి ప్రభుత్వం నుండి రూ.2.50లక్షలు ప్రోత్సాహకం కింద అందిస్తున్నామని అన్నారు. కులాంతర వివాహం చేసుకున్న వారిలో ఒకరు ఎస్సీ కులానికి చెందిన వారై ఉండాలని డీడీ కస్తాల సత్యనారాయణ స్పష్టం చేశారు.

**నిరుపేద విద్యార్థులకు వరం..**

బీఆర్ అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి ఇప్పటివరకు ఉన్నత విద్య ధనిక విద్యార్థులకే పరిమితమైందనీ, దీన్ని అధిగమించడానికి రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకం ప్రవేశపెట్టిందని కస్తాల సత్యనారాయణ తెలిపారు. ఈ పథకం కింద విదేశాల్లో చదివే విద్యా ర్థులకు రూ.20 లక్షల వరకు ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం అందిస్తుందన్నారు. దీంతో పాటు విదేశాలకు వెళ్లేందుకు గాను విమాన టికెట్ కోసం రూ.50వేలు, వీసా ఖర్చుల కోసం రూ.30వేలు అదనంగా ప్రభుత్వం భరిస్తుందన్నారు. ఈ పథకం ద్వారా నిరుపేద విద్యార్థులు సైతం ఉన్నత విద్యను అందుకుని బంగారు భవిష్యత్తును అందుకుంటున్నారని అన్నారు.

**214మంది విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు..**

ఖమ్మం జిల్లాలో కార్పొరేట్ కాలేజీల్లో చదువుకుంటున్న 214మందికి పదో తరగతి పరీక్షల్లో వచ్చిన మెరిట్ ఆధారంగా హాస్టల్ పీజుకింద ఏడాదికి రూ.38 వేలు ప్రభుత్వం నుండి అందిస్తున్నామని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ అన్నారు. రూ.38వేల చొప్పున మొత్తం 214మంది విద్యార్థులకు అందిస్తున్నామని తెలిపారు. దీంతో పాటు బెస్ట్ అవైలేబుల్ స్కూళ్ల ద్వారా మొత్తం 261మంది విద్యార్థులకు కార్పొరేట్ స్కూళ్లలో సీట్లు కల్పించామన్నారు. ఇందులో మొదటి తరగతి విద్యార్థులకు డే స్కాలర్ గానూ, ఐదో తరగతి విద్యార్థుల వరకూ డే స్కాలర్‌కు రూ.28వేలు అందిస్తున్నామన్నారు. 5నుండి 10తరగతి విద్యార్థులకు హాస్టల్, స్కూలుకు కలిపి ఒకొక్కరికి రూ.42వేలు ప్రభుత్వం అందిస్తోందన్నారు. ప్రభుత్వ వసతి గృహాల్లో ఉంటున్న వారికి మొత్తం 14రకాల వస్తువులు అందిస్తున్నామని తెలిపారు.

**ఎస్సీ స్టడీ సర్కిళ్ల ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలు..**

ఖమ్మం జిల్లాలో 2016 నుండి 2022%--%23 వరకూ మొత్తం 9దశల్లో ఎస్సీ స్టడీ సర్కిళ్ల ద్వారా 826 మంది నిరుద్యోగ యువతకు అందించిన ప్రత్యేక శిక్షణలో పోలీస్ కానిస్టేబుల్స్, పంచాయతీ కార్యదర్శులు, తో పాటు వివిధ ప్రభుత్వ శాఖల్లో మొత్తం 96మందికి ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించినట్టు కస్తాల సత్యనారాయణ తెలిపారు. ఇందులో పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగానికి 38మంది, జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా 25మంది ఎంపికయ్యారని తెలిపారు. దీంతో పాటు జిల్లాలోని దళిత కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం పరిమిత యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్‌ను అందిస్తోందన్నారు. అన్ని విధాలుగా షెడ్యూల్డ్ కులాల







అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు.

# రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర దాతృత్వం..

■ **శ్రీదివ్య మణికంఠ అన్నదాన సేవా సమితికి లక్ష రూపాయల వితరణ**

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఖమ్మం ముస్తఫానగర్ లో అయ్యప్ప మాల దారుల కోసం ఐదేళ్లుగా శ్రీదివ్య మణికంఠ అన్నదాన సేవాసమితి ఆధ్వర్యంలో ప్రతి ఏటా 41రోజుల పాటు అయ్యప్ప స్వాములకు అన్నదానం చేస్తుండం తెలిసిందే.ఈ పుణ్య కార్యానికి ఎంపీ రవిచంద్ర సోమవారం హాజరై లక్ష రూపాయలు విరాళంగా అందించడం జరిగింది.ఈ





సందర్భంగా ఎంపీ రవిచంద్ర అయ్యప్ప స్వాములతో కలిసి పూజలో పాల్గొన్నారు, వారికి స్వయంగా భోజనం వడ్డించారు.గత ఐదేళ్లుగా అయ్యప్ప స్వాములకు క్రమం తప్పకుండా అన్నప్రసాదం అందించడం గొప్ప విషయమని ఎంపీ వద్దిరాజు నిర్వాహకులను కొనియాడారు.ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ,అన్నదాన సేవా సమితి అధ్యక్షులు చిర్రా రవి స్వామి,పుట్ట మల్లికార్జున్,మాచర్ల నరేష్,నిదిగొండ శేఖర్,రవితేజ, చరణ్, గురుబ్రహ్మం, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పల్లపోతు ప్రసాదరావు జన్మదిన వేడుకలు

**మధిర, కెరటం న్యూస్**

మధిర సేవా సమితి అధ్యక్షులు మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు మధిర కోదండ రామాలయం చైర్మన్ పల్లపోతు ప్రసాద్ రావు జన్మదినం సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ లో అన్నదానం నిర్వహించడం జరిగింది. మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో పల్లపోతుల ప్రసాద్ రావు చేతులు మీదుగా జన్మదిన కేకును కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూమధిర సేవా సమితి స్థాపించి మధిరలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ మీడియా రంగంలో ప్రవేశించి తన కలం ద్వారా కౌంటర్ ఇస్తూ మధిర అభివద్ధి చెందడానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్న పల్లపోతు ప్రసాద్ రావు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సిహారిని ప్రసాదరావు మరియు స్విమ్మింగ్ అసోసియేషన్ సభ్యులకు కతజ్ఞతలు తెలుపుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ సభ్యులు, భూక్య హనుమ, చుక్కా రాంబాబు, శీలం శ్రీనివాసరెడ్డి, వంగవీటి రాజశేఖర్



తదితరులు పాల్గొన్నారు.

# అనాధాశ్రమంలో పల్లపోతు ప్రసాద్ జన్మదిన వేడుకలు

**మధిర, డిసెంబర్11, కెరటం న్యూస్**

మధిర సేవా సమితి ఆధ్వర్యంలో సామాజిక సేవకులు నిరంతరం మధిర పట్టణంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నరామాలయం చైర్మన్ మధిర సేవా సమితి అధ్యక్షులు పల్లపోతు ప్రసాద్ పుట్టినరోజు వేడుకలు ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో అనాధలు వికలాంగుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అన్నదానం నిర్వహించిన మధిర సేవా సమితి వారికి ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమం నిర్వాహకులు దోర్నాల రామకష్ణ జ్యోతి సుదర్శన్ కతజ్ఞతలు తెలియజేశారు. మధిర సేవా సమితి సభ్యుల ఆధ్వర్యంలో పల్లపోతు ప్రసాదరావు జన్మదిన వేడుకలను ఆర్కే ఫౌండేషన్ అనాధాశ్రమం వద్ద కేక్ కటింగ్ చేశారు.ఈ కార్యక్రమంలో కోమటిడి శ్రీనివాసరావు,మిరియాల కాశీ విశ్వేశ్వర రావు,దాచేపల్లి ముత్యాలు,షేక్ జహంగీర్,వంగవీటి రాజశేఖర్,వేముల నవీన్ కుమార్, కోమటిసుధాకర్ రావు,




బాహటం(శ్రీనివాసరాజు,బాహాటం వనజ, దొడ్డ శ్రీనివాసరావు, కోన సుబ్బారావు, ఎస్కే సైదా పాల్గొన్నారు.

# రామచందర్ రావు మతికి నివాళులు అర్పించిన పువ్వాళ్ళ దుర్గాప్రసాద్

**వైరా, కెరటం న్యూస్**

ఖమ్మం జిల్లా వైరా పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యండ్రపుడి రామచందర్ రావు మరణించడంతో సమాచారం తెలుసున్న జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ యండ్రపుడి భౌతిక కాయాన్ని సందర్శించి కాంగ్రెస్ పార్టీ జెండా కప్పి , పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసినారు ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ మాట్లాడుతూ.. ఖమ్మం జిల్లా వైరా



మండలంలో కాంగ్రెస్ పార్టీ అభివద్ధికి ఎంతగానో కషి చేసినారు కాంగ్రెస్ పార్టీ ద్వారా ప్రజలకు అనేక సేవలు చేసిన వ్యక్తి అని కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కొప్పురావూరి వెంకటకష్ణ, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు హుస్సేన్, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దాసరి దానియేలు, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు మూడుముంతల గంగరాజు యాదవ్, యూత్ కాంగ్రెస్ నాయకులు కొప్పురావురి శబరినాథ్ తదితరులు నివాళులు అర్పించారు.



## కేసీఆర్ ను పరామర్శించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

సోమాజిగూడ యశోద ఆసుపత్రిలో మాజీ సీఎం కేసీఆర్ ని పరామర్శించిన రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, మరియు ఎన్టీవీ చైర్మన్ నరేంద్ర చౌదరి ఆసుపత్రి వద్ద స్వాగతం పలికిన మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, చెన్నూరు మాజీ శాసనసభ్యులు బాల్క సుమన్, యశోద ఆసుపత్రి వైస్ ప్రెసిడెంట్ సురేష్ కుమార్ తదితరులు. కేసిఆర్ ఆరోగ్య పరిస్థితులను యశోద ఆసుపత్రి వైద్యులను అడిగి తెలుసుకున్నారు



## కేసీఆర్ ని పరామర్శించిన సండ్ర వెంకట వీరయ్య

**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

యశోద ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ని సండ్ర వెంకట వీరయ్య గారు కలుసుకుని పరామర్శించారు. కేసీఆర్ గాయపడటం బాధాకరం అని ఆయన త్వరగా కోలుకోవాలని, ఆరోగ్యంగా ఉండాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానన్నారు.

## డిప్యూటీ సీఎంని కలిసిన ఉపాధిహామీ ఉద్యోగుల జేఏసీ

**మధిర, డిసెంబర్11, కెరటం న్యూస్**

తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నీ ఉదయం క్యాంప్ కార్యాలయం నందు ఖమ్మం జిల్లా ఉపాధిహామీ ఉద్యోగుల %జీూజ% ప్రధాన కార్యదర్శి ఆవుల సంతోష్ కుమార్ నేతత్వంలో ఉద్యోగులందరు మర్యాదపూర్వకంగా కలిసి బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఉపాధిహామీ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. వినతిపత్రంను పరిశీలించి డిప్యూటీ %జవీ% గారు అతి త్వరలో మీ ఉద్యోగ సంఘాలతో మాట్లాడుతానని తెలిపారు. డిప్యూటీ %జవీ% గారిని కలిసిన వారిలో %జీూజ% నేతలు రేలచర్ల అనిల్ కుమార్, జానకి రామిరెడ్డి, విజయలక్ష్మి, నాగేశ్వర్రావు, గిరిష్, సుజాత, కాంతమ్మ, భాస్కర్, రంజిత్, లక్ష్మయ్య లు పాల్గొన్నారు.



# ఆర్గానిక్ హబ్‌గా మధిరను అభివద్ధి చేద్దాం

■ అధికారుల సమీక్షలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క వెల్లడి

**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి**



మధిర నియోజకవర్గాన్ని ఆర్గానిక్ హబ్బుగా అభివద్ధి చేస్తానని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. సోమవారం మధిర క్యాంపు కార్యాలయంలో డిఆర్డిఓ ఐకెపి ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు. బిఆర్ఎస్ ప్రభుత్వం సేంద్రియ వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి ప్రోత్సహిస్తుందన్నారు. తెలంగాణ ప్రజలు కూడా సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తుల వినియోగానికి మక్కువ చూపిస్తున్న క్రమంలో మధిర నియోజకవర్గంలో సేంద్రియ పంటలను ఉత్పత్తి చేయడం వల్ల రైతులు ఆర్థికంగా అభివద్ధి చెందుతారని వివరించారు. వ్యవసాయ నిపుణులను పిలిపించి లాభసాటిగా ఉండే పంటలపై రైతులకు అవగాహన కల్పిస్తామన్నారు. పండించిన పంటలకు సైతం పంట పెట్టుబడికి మించి మంచి లాభాలు వచ్చే విధంగా మార్కెటింగ్ సౌకర్యం కల్పించడానికి తగిన ప్రాజెక్టును త్వరలోనే రూపొందిస్తామని వివరించారు.

## కనకదుర్గమ్మ ఆలయంలో మంత్రి పొంగులేటి దంపతులు

**విజయవాడ, కెరటం న్యూస్ ప్రతినిధి**



బెజవాడ కనక దుర్గమ్మ తల్లిని తెలంగాణ రెవెన్యూ, గహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాధురి దంపతులు దర్శించుకున్నారు. వీరి వెంట మంత్రి సోదరుడు పొంగులేటి ప్రసాద రెడ్డి, శ్రీ లక్ష్మి దంపతులు కూడా ఉన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఉమ్మడి రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. తొలుత ఆలయ కమిటీ బాధ్యులు మంత్రి పొంగులేటికి ఘనస్వాగతం పలికారు. శాలువ, మెమొంటోను అందచేసి మంత్రి పొంగులేటిని ఆలయ మర్యాదలతో సత్కరించారు.

## గౌరవ వందనం స్వీకరించిన

# డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

**మధిర, కెరటం న్యూస్**

డిప్యూటీ సిఎం పదవిని స్వీకరించిమొట్టమొదటిసారిగా మధిర ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం కు వచ్చిన సందర్భంగా మల్లు భట్టి విక్రమార్కకి ప్రోటోకాల్ లో భాగంగా గాడ్స్ ఇంచార్జ్ ఆధ్వర్యంలో గౌరవ వందనం చేశారు ఈ కార్యక్రమంలో మధిర సి ఐ వసంత కుమార్ , పట్టణ ఎస్ఐ రాజేష్, రూరల్ ఎస్సై రఫీ మరియు గాడ్స్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# త్రివేణిలో మాక్ పార్లమెంట్

**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్**




ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో ప్రైమరీ విద్యార్థుల చేత మాకు పార్లమెంట్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అధికార పక్షము విపక్షాల వలె రెండు వర్గాలుగా కూర్చుని జాతీయ సంపద సష్టి, దేశంలో ఉన్న సమస్యలు, విద్య విజ్ఞానం వైద్యం మొదలైన రంగాలలో దేశం ఏ విధంగా ముందుకు వెళ్లాలి అనే అంశాలపై చర్చించడం కార్యక్రమంలో పాల్గొన్న తల్లితండ్రులు, ఆహుతులందరినీ ఆకర్షించింది. చిన్నపిల్లలు కూడా ఎంత చక్కగా తయారై చర్చలో పాల్గొనడం ఎంతో ఆనందం కలిగించిందని పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి అభినందనలు తెలియజేశారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థిని విద్యార్థులలోని సజనాత్మకతను వెలికి తీస్తామని పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ అన్నారు. ఈ క్రమంలో త్రివేణి కష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురలీకష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## అధిక ఫీజులు తీసుకుంటున్న

# కార్పొరేట్ విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేయాలి..

■ పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్స్ తక్షణమే విడుదల చేయాలి..

**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్**



పీడీఎస్ యూ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ గౌతమ్ కి వినతి పత్రం అందించడం జరిగింది.. ఈ సందర్భంగా పీడీఎస్ యూ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి మస్తాన్ జిల్లా ఉపాధ్యక్షులు క్రాంతి పాల్గొని మాట్లాడుతూ. గతంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వంలో పెండింగ్లో ఉన్న స్కాల ర్షిప్ ఫెజర్మెంట్ విడుదల చేయకుండా ఉన్నది ఇప్ప టికైనా కొత్తగా ఏర్పాటు అయిన కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే స్కాలర్ చేయాలని వారు కోరారు ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్న గురుకులాలకు సొంత భవనా లు నిర్మించాలని పెండింగ్లో ఉన్న రూ. 5135 కోట్ల రూపాయలు ఫీజు రీమ్బుర్స్మెంట్ మరియు స్కాల ర్షిప్స్ తక్షణమే విడుదల చేయాలని ఖమ్మం జిల్లాలో ఉన్నటు కార్పొరేట్ విద్యాసంస్థలు తల్లిదండ్రుల వద్ద అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు కార్పొరేట్ విద్యాసంస్థలు గుర్తింపు రద్దు చేయాలని మరియు ప్రతి మండల కేంద్రంలో ప్రభుత్వం జూనియర్ కళాశాలలను ఏర్పాటు చేయాలని హాస్టల్ సమస్యలు పరిష్కరించా లని కలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వటం జరిగింది జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అనేక పోరాటాలకు సిద్ధం అవుతామని మరెన్నో ఉద్యమాలు నిర్వహించి విద్యా ర్థుల పక్షాన ఉద్యమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాలు హెచ్చరిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సాగర్ చందు మనోజ తదితరులు పాల్గొన్నారు.

# మధిరలో ప్రతిష్టాత్మక ప్రాజెక్టు

**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి**

ఇందిర పాడీ డైరీ ఏర్పాటు చేసి నియోజకవర్గంలోని డ్వాక్రా గ్రూపులో ఉన్న మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారు చేస్తానని అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీని అమలు చేయడానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శ్రీకారం చుట్టారు. డిప్యూటీ సీఎం గా పదవి బాధ్యతలు చేపట్టి తొలిసారిగా మధిర నియోజకవర్గానికి వచ్చిన ఆయన సోమవారం డిఆర్డిఓ ఐకెపి అధికారులను మధిర క్యాంపు కార్యాలయానికి పిలిపించుకొని ఇందిరా డైరీ ఏర్పాటుకు శ్రీకారం చుట్టాలని దశ దిశ నిర్దేశం చేశారు. 2013- 14 సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఈ ప్రాజెక్టును అమలు చేయాలని భావించిన ఆయన ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఇందిర డైరీ ఇండస్ట్రియల్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ (మధిర విలేజ్ పేరిట) ఏర్పాటు చేసి పరిశ్రమ ఏర్పాటు కావలసిన భూమిని సైతం అలాట్మెంట్ చేయించారు. రాష్ట్ర పునర్విభజన జరిగిన తర్వాత బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ పది సంవత్సరాల కాలంలో ఈ ప్రాజెక్టును కాగితాలకే పరిమితం చేసింది. ఈ ప్రాజెక్టు పట్ల సరైన అవగాహన లేకపోవడం, అమలు చేయాలన్న చిత్తశుద్ధి లోపించడం వల్ల పది సంవత్సరాలుగా ఈ ప్రాజెక్టు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నచందంగా నిర్లక్ష్యానికి గురైంది. నియోజకవర్గ అభివృద్ధి పట్ల విజన్ ఉన్న నాయకుడు భట్టి విక్రమార్కమల్లు తిరిగి ఈ ప్రాజెక్టును మధిరలో పైలెట్ ప్రాజెక్టుగా ప్రారంభించేందుకు కసరత్తు మొదలు పెట్టారు. ఇందిర డైరీ ఏర్పాటు కావడం వల్ల నియోజకవర్గంలోని డ్వాక్రా సంఘాల్లో ఉన్న 53 వేల మంది మహిళలు పాడి పారిశ్రామికవేత్తలుగా ఎదగనున్నారు. వీరికి పాల ఉత్పత్తిపై ఇచ్చే ఆదాయంతో పాటు డైరీకి వచ్చిన లాభాల్లో కూడా వాటాదారులుగా కల్పించి లాభాలను పంచుతారు. వీరితోపాటు వ్యవసాయంపై అవగాహన కలిగిన నిరుద్యోగ యువతకు కూడా ఈ పరిశ్రమ ద్వారా ప్రత్యక్షంగా పరోక్షంగా వందలాది మందికి ఉపాధి కలగనుంది. నిత్యం నాలుగు లక్షల లీటర్ల పాల ఉత్పత్తి చేసే పరిశ్రమగా ఇందిరా డైరీ ఏర్పాటుకు భారీ ప్రణాళికలను భట్టి విక్రమార్క రూపొందిస్తున్నారు. అమూల్ కంపెనీకి మించి ఇందిరా డైరీని పెద్ద పరిశ్రమగా అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో ఈ ప్రాజెక్టును మొదలు పెడుతున్నారు.

**డిఆర్డిఓ, ఐకేపీ అధికారులతో సమీక్షా..**

ఇందిర డైరీ ఏర్పాటు కోసం మధిర క్యాంపు కార్యాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు జిల్లా డిఆర్డిఓ ఎం విద్య చందన, డిపిఎంలు శ్రీనివాస్, దర్గయ్య, ఐదు మండలాల ఏపీఎంలు, సీసీలు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు ఈ ప్రాజెక్టు అమలుకు దశ దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ నియోజకవర్గంలో డ్వాక్రా గ్రూపులో ఉన్న 53 వేల మంది మహిళలను పాడి పారిశ్రామికవేత్తలుగా తయారు చేయడం లక్ష్యంగా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. ఐకెపి శాఖ చాల విలువైనదని రోటీన్ పరిపాలన కోసం పెట్టిన శాఖ కాదని ఉపోద్ఘాతం చేశారు. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకొని ఆర్థిక స్వావలంబన పొందే విధంగా, స్వయం ఉపాధి రంగాల్లో రాణించే విధంగా ఐకెపి అధికారులు పనిచేయాల్సి ఉంటుందన్నారు. పిల్లల భవిష్యత్తుకు కావలసిన ఆర్థిక వనరులను మహిళలు కల్పిస్తే రాష్ట్ర భవిష్యత్తు జరుగుతుందన్నారు. సంపద సృష్టించాలి అన్న ఆలోచనతో పని విధానం ఉండాలని అధికారులకు నిర్దేశించారు. నియోజకవర్గంలో ఇందిరా డైరీ ఏర్పాటుకు 2013-14 సంవత్సరంలో శ్రీకారం చుట్టినప్పటికీ రాష్ట్ర పునర్విభజన వల్ల పెండింగ్ పడిందన్నారు ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం ఈ ప్రాజెక్టును పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేసిందని వివరించారు.

డ్వాక్రా గ్రూపు లో ఉన్న మహిళలకు పాడీ గేదెలు ఇప్పించి వారి నుంచి పాల సేకరణ ఇందిర డైరీ చేస్తుందన్నారు. సేకరించిన పాలను మార్కెట్ చేయడంతో పాటు మిగిలిన పాలతో తయారు చేసే ప్రతి ప్రోడక్ట్ ను ఉత్పత్తి చేస్తారని చెప్పారు. ప్రస్తుతం మార్కెట్లో ఉన్న అమూల్ కంపెనీకి మించి ఇందిరా డైరీ ఉంటుందన్నారు. ఇందిరా డైరీలో ఉండే సభ్యులకు పాల ఉత్పత్తితో వచ్చే ఆదాయంతో పాటు పరిశ్రమలో వచ్చే లాభాల్లో వాటాదారులుగా చేర్చుతామన్నారు అదేవిధంగా వ్యవసాయం పైన అవగాహన, ఆధారపడి ఉన్న నిరుద్యోగులకు సైతం ఈ పరిశ్రమలో ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధిని కల్పిస్తామని వివరించారు. పాడి ఉత్పత్తి కోసం పశువులకు కావలసిన పచ్చి గడ్డి, ఎండు గడ్డి, దాణా ను మహిళా రైతులకు ఇంటింటికి వెళ్లి సరఫరా చేయడానికి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తామన్నారు. ఒక్కో మండలాన్ని నాలుగు బ్లాకులుగా విభజన చేసి నిరుద్యోగ యువతకు రుణాలు ఇచ్చి వాహనాలు, గడ్డి కటింగ్ మిషన్స్, దాణా మిక్సింగ్ మిషిన్లు సమకూర్చుతామన్నారు. అదే విధంగా పాడి పశువుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామన్నారు ప్రతి మండలంలో వెటర్నరీ అంబులెన్స్ ఏర్పాటు చేయడంతో పాటు డాక్టర్లను ఏర్పాటు చేసి క్రమం తప్పకుండా పాడీ గేదెలకు వ్యాక్సినేషన్ తో పాటు వైద్య పరీక్షలు చేయిస్తామన్నారు. పాడి గేదెలు జబ్బు పడ్డప్పుడు రైతులు ఫోన్ చేస్తే 108 తరహాలోనే వెటర్నరీ అంబులెన్సులో వాటి వద్దకు వెళ్లి వైద్యం అందించే విధంగా ఈ ప్రాజెక్టును రూపకల్పన చేశామని చెప్పారు. ఈ ప్రాజెక్టు పర్యవేక్షణకు డిఆర్డిఓ నుంచి ప్రత్యేక అధికారిని నియామకం చేసి పురోగతి స్థితిగతులపై ప్రతివారం సమీక్ష చేస్తామన్నారు. ఈ ప్రాజెక్టు అమలు లక్ష్యాల కనుగుణంగా అధికారులు చిత్తశుద్ధితో మనస్ఫూర్తిగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ ప్రాజెక్టును తొలుత పైలెట్ ప్రాజెక్టుగా మధిరలో ప్రారంభించి రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తామని చెప్పారు.



## కలకోట యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎస్సై సాయికుమార్‌కి ఘన సన్మానం

**బోనకల్ కెరటం న్యూస్ ప్రతినిధి:**

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల లో భాగంగా విధి నిర్వహణలో బాధ్యతయుతంగా నిర్వహించి లా అండ్ ఆర్డర్ విషయంలో మండలంలో ఉన్న ప్రతి గ్రామాలలో ఎలాంటి గొడవలు జరగకుండా పెట్రోలింగ్ నిర్వహించి పనిచేసిన ఎస్ఐ సాయికుమార్ ని అభినందించి పైడిపల్లి కిషోర్ కుమార్ యువసేన యూత్ కాంగ్రెస్ కలకోట వారి ఆధ్వర్యంలో ఆదివారం బోనకల్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సాయి కుమార్ ని కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కలకోట యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జంగం రాజేష్, నాలుగో వార్డ్ సభ్యులు ఆంజనేయులు. యూత్ కాంగ్రెస్ నాయకులు కటికల శ్యాంబాబు, జంగం శేఖర్ బాబు, జంగం ప్రవీణ్, జంగం ప్రశాంత్ ,వేము ప్రశాంత్ పాల్గొన్నారు.

## 108లో శిశువు జననం

**బోనకల్ కెరటం న్యూస్ ప్రతినిధి:**



మండల పరిధిలోని చిరునోముల గ్రామానికి చెందిన తెల్లబోయిన భవాని (22) పురిటి నొప్పులు తో 108 అంబులెన్స్ కు ఫోన్ చేయగా హుటాహుటిన స్పందించిన 108 సిబ్బంది కోట భానుసహాన్ మర్రి వంశీ సంఘటన స్థలం నుంచి ఖమ్మం మాతా శిశు కేంద్రమునకు తరలించుండగా మార్గమధ్యంలో అంబులెన్స్ లోని పురిటి నొప్పులు ఎక్కువ అవ్వగా డెలివరీ చేయడం జరిగింది. తర్వాత తల్లి బిడ్డను ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి లో మాతా శిశు ఆరోగ్య కేంద్రం మనకు తరలించడం జరిగింది. వారి కుటుంబ సభ్యులు 108 సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.

## గురుకుల విద్యార్థికి గోల్డ్ మెడల్

**బోనకల్ కెరటం న్యూస్ ప్రతినిధి:**

అండర్ 19 రాష్ట్రస్థాయి విభాగంలో బోనకల్ గురుకుల పాఠశాల విద్యార్థికి గోల్డ్ మెడల్ లభించింది. ఈనెల 7వ తేదీ నుండి 9వ తేదీ వరకు హన్మకొండలో జరిగిన 67వ రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడల్లో అండర్ 19 విభాగంలో బొనకల్ మహాత్మా గాంధీ పూలే గురుకుల విద్యార్థి 4ఐ100 రిలే లో జి రవీందర్ గోల్డ్ మెడల్ సాధించటం జరిగింది. 4ఐ400 రిలే లో యం సంతోష్ సిల్వర్ మెడల్ సాధించటం జరిగింది. వీరికి ఆర్సిఓ అంజలి , కళాశాల ప్రిన్సిపాల్ సుష్మా , పిఈటి వెంకట్రావు కళాశాల అధ్యాపక బృందం అభిందించినారు.



## మంత్రి పొంగులేటిని కలిసిన బోనకల్ సర్పంచ్

**బోనకల్ కెరటం న్యూస్ ప్రతినిధి:**

రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు ముగించుకొని తొలిసారిగా ఖమ్మం జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని ఆదివారం బోనకల్ సర్పంచ్ భూక్య సైదా నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం ఇచ్చి అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముందు ముందు మరెన్నో పదవులు అధిరోహించాలని ఖమ్మం జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు నడపాలని, మీరు చేసే ఈ సేవలు పేద ప్రజలకు అంకితం కావాలని, జిల్లా ప్రజల అండదండలు మీకు ఎల్లవేళలా ఉంటాయని, జిల్లా ప్రజల గుండెల్లో మీరు నిలిచి ఉన్నారని, ప్రజలలో మీ మీద ఉన్న అభిమానం చెరగని ముద్ర అని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## వేడుకలా కోటి దీపోత్సవం

**ముదిగొండ, కెరటం న్యూస్**

వనం వారి కిష్ణాపురం శ్రీ ప్రసన్నాంజనేయ షిరిడి సాయిబాబా దేవాలయంలో కళ్యాణ కార్యక్రమాన్ని బో ౹ర వాసుదేవా చార్యులు శ్రీనివాసచార్యులు శివపార్వతుల కళ్యాణం కోటి దీపోత్సవం భక్తిశ్రద్ధలతో దేవాలయం కమిటీ సభ్యులు విజయవంతంగా నిర్వహించినారు ఈ కార్యక్రమంలో కిష్టాపురం భక్తులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి కోట దీపోత్సవానికి ఖర్చు మరీ వచ్చిన భక్తులకు అన్నదానం దాతలు గుత్త కృష్ణమూర్తి ధర్మ పత్ని సుశీల ఈరు మాట్లాడుతూ ఇటువంటి పుణ్య కార్యక్రమాలు భక్తి కార్యక్రమాలు ప్రతి సంవత్సరం ఇలాగే భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో నీరు కొండ సతీష్ నెల్లూరి గోవిందరావు బత్తుల సీతయ్య మల్లెల అజయ్ బత్తుల వెంకట రామయ్య తదితరులు పాల్గొన్నారు.